క్లుప్తంగా

ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన



లింగంపేట రామాలయం వద్ద ఎడ్లబండ్ల ఊరేగింపు

లింగంపేట : మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఆదివారం గ్రామస్తులు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పువాయిద్యాలతో ఎడ్లబండ్లను ఊరేగించి రామాలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. బాణాపూర్, భవానిపేట తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న యువకులు

దోమకొండ : మండలంలోని అంబారిపేట గ్రామంలో ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకులు శివాజీ విగ్రహ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు.త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం ఊరేగింపు



శివాజీ విగ్రహాన్ని ఊరేగిస్తున్న యువకులు

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని యువకులు, గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పట్లోళ్ల కిషోర్‌కుమార్, చిర ంజీవి, సాయిలు, ప్రసన్న, సాయిలు తదితరులున్నారు.

చందాలు వేసి బోరు వేసుకున్న గ్రామస్తులు



బోరు నుంచి వస్తున్న నీరు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని లింగంపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది. గ్రామస్తులే చందాలు వేసుకుని స్వయంగా బోరు వేయించారు. దీంతో బోరు బావిలో పుష్కలంగా నీరు పడడంతో హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి రూ.500 చొప్పున వేసుకుని బోరు వేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దామోదర్ రావు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

అగ్నిపథ్‌కు యువకుడి ఎంపిక



కృష్ణను అభినందిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డి : మండలంలోని భిక్కనూర్ గ్రామానికి చెందిన కుర్మ కృష్ణ అగ్నిపథ్‌కు ఎంపికైనట్లు స్థానికులు ఆదివారం తెలిపారు. అగ్నిపథ్‌కు ఎంపికైన కృష్ణను గ్రామస్తులు అభినందించారు. అతడిని సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబాలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, చందు, రవీందర్, సాయిప్రసాద్, భరత్, బాలరాజు తదితరులున్నారు.

సామాజిక వేత్త సుభాష్‌రెడ్డికి సన్మానం



సుభాష్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

మాచారెడ్డి : విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న సామాజిక వేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డిని ఆదివారం ఫరీదుపేట గ్రామస్తులు సన్మానించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సుభాష్‌రెడ్డికి పూర్ణ కుంభస్వాగతంతో పలికారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. ఫరీదుపేట గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, అందుకు తాను అండగా ఉంటానని ఆయన తెలిపారు.



బాన్సువాడ రూరల్: పోచారం గ్రామంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బాన్సువాడ రామాలయంలో రాముడి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



రామారెడ్డిలో ..



భిక్కనూరు: పెద్దమల్లారెడ్డిలో ..

ఘనంగా రాములోరి కల్యాణం



గాంధారిలో ..

జిల్లావ్యాప్తంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని రామ, హనుమాన్ ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని అర్చకులు ఘనంగా జరిపించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలు, పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. భక్తులు సీతారాముల విగ్రహాలకు ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కామారెడ్డి పట్టణంలో శ్రీరామ కోటి జప లిఖిత ప్రచారకులు కృష్ణానందస్వామి రామ నవమి ఉత్సవాల కల్యాణ మండపాలను సందర్శించి ప్రవచనాలు చేశారు. *–సాక్షి నెట్ వర్క్*



రామారెడ్డిలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



నస్రుల్లాబాద్‌లో..



రాజంపేటలో..



దోమకొండలో..



పిట్లం : చిల్లర్గిలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



మాచారెడ్డి మండలంలోని పోలంపల్లిలో ..



సదాశివనగర్ : కుప్రియాల్‌లో ..



లింగంపేట రామాలయంలో ..



కామారెడ్డి రూరల్ : అడ్లూర్ రామాలయంలో ..



ఎల్లారెడ్డిలో స్వామి వారికి తలంబ్రాలు పోస్తున్న భక్తులు



గోపాల్‌పేట కోదండ రామాలయంలో..



కామారెడ్డి రైల్వే స్టేషన్ మండపంలో ..



మద్నూర్‌లో దోలారోహణం చేస్తున్న మహిళలు



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న నిజాంసాగర్ ఎస్సై శివకుమార్

దేశంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ



బాన్సువాడలో బీజేపీ జెండాను ఆవిష్కరించిన యెండల లక్ష్మీనారాయణ



మద్నూర్‌లో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే, నాయకులు

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ
- ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

సాక్షి నెట్ వర్క్ : దేశంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం బాన్సువాడ కార్యాలయం వద్ద బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషన్ ఫస్ట్–పార్టీ సెకండ్–సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. మద్నూర్ బీజేపీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే అరుణతార, నాయకులు ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ గల కార్యకర్తలతో పార్టీ ముందుకు సాగుతుందన్నారు. పలు మండలాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలాధ్యక్షులు బీజేపీ జెండాను ఎగురవేశారు.



నస్రుల్లాబాద్‌లో జెండాను ఎగురవేస్తున్న మండలాధ్యక్షుడు సున్నం సాయిలు



మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో ..



ఎల్లారెడ్డిలో ..



గోపాల్‌పేటలో..



భిక్కనూరులో ...



దోమకొండలో ..

భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గం ఎన్నిక



భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గ సభ్యులు



రెడ్డి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మెంగారం గ్రామ భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సీజీఆర్ఎఫ్ మెంబర్ రాజాగౌడ్ తెలిపారు. అధ్యక్షుడిగా అన్నం సాయిలు, ఉపాధ్యక్షుడిగా పుట్ట దత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కొమ్ముల రవికిరణ్, సహాయకార్యదర్శిగా కొమ్ముల నాగరాజు, సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం నూతన..

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షుడిగా గుండ్రెడ్డి దత్తారెడ్డి, కార్యదర్శిగా నల్లవెల్లి చిన్న రాజిరెడ్డి, కోశాధికారిగా యాల్ భూపాల్ రెడ్డి, కార్యవర్గసభ్యులుగా మామిడి బాల్‌రెడ్డి, కాటిపల్లి చిన్న సాయిరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దత్తారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

దేవునిపల్లి కుర్మ సంఘం..

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి కుర్మ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెట్కూరి రవి, ఉపాధ్యక్షుడిగా మినాయి చిన్న భీరయ్య, క్యాషియర్‌గా దర్షపు రమేష్, సెక్రెటరీగా బండారి భైరయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

శబరిమాత ఆశ్రమం వరకు భక్తుల పాదయాత్ర

తాడ్వాయి : మండలంలోని ఎండ్రియాల్ గ్రామం నుంచి ఆదివారం భక్తులు తాడ్వాయి శ్రీశబరిమాత ఆశ్రమం వరకు పాదయాత్రగా వచ్చారు. గ్రామానికి చెందిన సుమారు 300మంది భగవన్నామ సంకీర్తనలతో భజనలు చేసుకుంటూ ఉదయం పాదయాత్రగా బయలు దేరారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు.

కొండగట్టు ఆలయానికి..

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రానికి చెందిన రంగ్‌పవార్ గణేశ్, మండలంలోని అవాల్‌గావ్ గ్రామానికి చెందిన బాలాజీ హనుమాన్ స్వాములు మద్నూర్ నుంచి జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పాదయాత్రగా వెళ్లారు. మద్నూర్‌లోని గనొట్టి హనుమాన్ ఆలయంలో ఆంజన్న స్వాముల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి పాదయాత్ర చేపట్టినట్లు వారు చెప్పారు.



పాదయాత్ర చేస్తున్న భక్తులు

ఉత్సవాలకు మత్తడి పోచమ్మ ఆలయం ముస్తాబు



ఉత్సవాలకు సిద్ధం చేసిన రథం

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో మత్తడి పోచమ్మ ఉత్సవాలకు అమ్మవారి ఆలయాన్ని ముస్తాబు చేశారు. సోమవారం సాయంత్రం ట్రాక్టర్ల ప్రదర్శన జాతర, రాత్రి వేళ రథోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అమ్మవారికి రూ. 1.7 లక్షలు వ్యయంతో కొత్తగా ఇనుప రథాన్ని తయారు చేయించారు. మహమ్మద్ నగర్ మండల కేంద్రం నుంచి నర్వ గ్రామం వరకు భజన సంకీర్తనలు, పాదయాత్రగా రథాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.మత్తడి పోచమ్మ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహిస్తుంచనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కొబ్బరికాయ నుంచి రూ. వేయి నగదుతో పాటు 2 తులాలు, 5 తులాల వెండికడియాన్ని విజేతలుగా నిలిచిన మల్లయోధులకు బహుకరించనున్నారు.

మెంగారం, రాములగుట్టలో నేడు కుస్తీ పోటీలు

లింగంపేట/నస్రుల్లాబాద్ : లింగంపేట మండలం మెంగారం గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద, నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి రాములగుట్ట రామాలయం వద్ద సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కుస్తీ పోటీల్లో పాల్గొనడానికి కుస్తీ వీరులు తరలిరావాలని కోరారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

తాడ్వాయి : మండల కేంద్రంలో ఈనెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని రక్తదాతల సమూహ ఫౌండర్, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, అధ్యక్షుడు జమీల్ అహ్మద్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రక్తదానానికి సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకట్‌రమణ, వెంకట్‌రెడ్డి, సంజీవులు, అఖిల్‌రావు, మహిపాల్‌రెడ్డి, శివాజీ, చిరంజీవీ, నరేష్, సంతోష్, వినయ్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజలకు సేవ చేస్తేనే గుర్తింపు



పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డిని సన్మానిస్తున్న నేతలు

భిక్కనూరు : ప్రజలకు సేవ చేస్తేనే సమాజంలో గుర్తింపు వస్తుందని పీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం దోమకొండ, భిక్కనూరు మండలాలకు చెందిన కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఇంద్రకరణ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను పలువురు నేతలు కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బల్యాల సుదర్శన్, అనంత్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నీల అంజయ్య, చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న నాయకులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని గోపాల్‌పేటలో ఆదివారం కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన కొంటూరి విజయలక్ష్మికి రూ.14,600చెక్కును, ఒడ్డె దుర్గవ్వకు రూ.12వేల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు గ్రామకమిటీ అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఇమామ్, నాయకులు ఫారూక్, గులాం, బాబు, ఖలీం, మసూద్ తదితరులున్నారు.

నెట్ బాల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రఘురాం

బి.రఘురాం

కామారెడ్డి అర్బన్ : తెలంగాణ నెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా హస్గుల్ జెడ్పీహెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయుడు బి.రఘురాం ఎన్నికైనట్టు టీజీ పేటా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సాయిమౌర్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం (టీజీపేటా) అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.స్వామిగౌడ్, పయ్యావుల అశోక్, ప్రతినిధులు శ్రీనివాస్, నాగరాజు, బాలు, సంగారెడ్డిలు రఘురాంకు అభినందనలు తెలిపారు.